కాలుష్య నివారణకు కృషి చేయాలి



స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు తదితరులు

ఆల్విన్‌కాలనీ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు వద్ద వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు, డీసీ కృష్ణయ్య, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శ్రీ వాత్సవ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మమత పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ ఇందసేనా, ఏఈ రాజీవ్, విశ్వం, ఎస్‌ఆర్‌పీ సత్యనారాయణ, హార్టికల్చర్ దాసు, ఎంటమాలజి సూపర్ వైజర్ నరసింహ, వర్కు ఇన్‌స్పెక్టర్ రతన్‌నాయక్, ముస్తఫా, లతా, జ్యోతి, ఎలేంద్ర, రేణుక, సుబ్బలక్ష్మీ, దుర్గా పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి.. పచ్చదనం పెంచాలి..

ఆల్విన్‌కాలనీ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పాపమ్మ బస్తీలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. కాలనీ వాసులకు మొక్కలు పంపిణీ చేశారు. కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు మొక్కలు నాటాలని, పచ్చదనం పెంచాలని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆర్‌పిలు, సమాఖ్య లీడర్లు, మహిళా సంఘాల సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



పాపమ్మబస్తీలో మొక్క నాటిన వెంకటేష్‌గౌడ్

మొక్కల పంపిణీ



నల్ల చెరువు ప్రాంతంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే కృష్ణారావు, జూపల్లి సత్యనారాయణ

కూకట్‌పల్లి: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి నల్ల చెరువు వద్ద మొక్కలు నాటారు. పలు మొక్కలను స్థానికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌తరాలకు మనం ఇచ్చే ఆస్తి పర్యావరణాన్ని కాపాడటమే అని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, సంతోష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కాంట్రాక్ట్ బిల్లులు చెల్లించండి



అపూర్వ చౌహాన్‌ను కలిసిన కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

మోతీనగర్: ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఇప్పించాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను జంట నగరాల కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. శుక్రవారం జోనల్ కమిషనర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. మౌలిక వసతులు కల్పించిన బిల్లులను వెంటనే మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చక్రవర్తి, అన్నెం కోటిరెడ్డి, బాలిరెడ్డి, వెంకటేష్, విజయ్ కుమార్, వేముల ఆంజనేయులు, ఐలయ్య, శంకర్, యాదగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.



వన మహోత్సవంలో పాల్గొన్న కోడిచర్ల మహేందర్

మొక్కలు నాటి సంరక్షించాలి

మోతీనగర్: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో మూసాపేట డివిజన్ కార్పొరేటర్ కోడిచర్ల మహేందర్ బబ్బుగూడలోని ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు మొక్కలు నాటి పెంచాలన్నారు. పచ్చదనంతోనే చిన్నవారు, పెద్దలు ఆరోగ్యంగా, ఆహ్లాదకరంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఏఈ అనురాగ్, సీఈఓ మురళి, యూబీడీ శ్రావణ్, పారిశుధ్య కార్మికులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు రమేష్ నాయర్, శ్రీధర్, డాకయ్య, మనోహర్, నాగరాజు, శోభారాజన్, లింగా, సతీష్ చారి, శ్రీకాంత్, వెంకట్, భాస్కర్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణపై విద్యార్థుల ర్యాలీ



హెచ్‌ఎల్ పార్కులో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్ తదితరులు

ఓల్డ్‌బోయిన్‌పల్లి: దోమలు వృద్ధి చెందకుండా ఉండాలంటే మన పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అప్పుడే లార్వా దశలో ఉన్న దోమలను నిర్మూలించవచ్చని ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. శుక్రవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జీహెచ్‌ఎంసీ సిబ్బంది హెచ్‌ఎల్ పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఎస్‌ఆర్‌డీజీ హైస్కూల్ విద్యార్థులతో కలసి దోమల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా హస్మత్‌పేట జడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్ విద్యార్థులతో పెద్ద ఎత్తున దోమల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంటమాలజీ సూపర్‌వైజర్ స్వామి, సిబ్బంది మహిపాల్‌రెడ్డి, సుదర్శన్ స్వామి, చైతన్య, మల్లేష్, శ్రీనివాస్‌గౌడ్, గణేష్, రాంకీ సూపర్‌వైజర్ అరుణ, సురేఖ, ఉపాధ్యాయులు, నాయకులు బుర్రి యాదగిరి, చందుయాదవ్, శ్రీనివాస్, కాలనీ వాసులు కరుణాకర్‌రెడ్డి, రాంబాబు, కనకదాస్ పాల్గొన్నారు.



దోమల నివారణపై హస్మత్‌పేటలో స్కూల్ విద్యార్థులతో అవగాహన ర్యాలీ

కాలనీల్లో పచ్చదనం పెంచాలి

బాలానగర్: ప్రతి కాలనీలో పచ్చదనం పెంచాలని సీపీఐ మండల కార్యదర్శి జి.కృష్ణ అన్నారు. శుక్రవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీ నగర్ కాలనీలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని జీహెచ్‌ఎంసీ సిబ్బంది నిర్వహించారు. అనంతరం కాలనీ వాసులకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె. మల్లిఖార్జున్‌చారి, షాహిదాబేగం, యాదమ్మ, మంజుల, లలిత, ఎస్‌ఎఫ్‌ఏ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



పుట్టలో పాలు పోస్తున్న భక్తులు



శ్రీ సంతాన నాగదేవత ఆలయంలో పూజలు చేసిన శ్రావణ్‌కుమార్

నాగదేవతకు పూజలు



మోతీనగర్: నాగపంచమి సందర్భంగా శుక్రవారం మూసాపేట, అల్లాపూర్ డివిజన్‌లలోని నాగదేవత ఆలయాలు నాగపుట్టల వద్ద మహిళా భక్తులు పూజలు చేశారు. అల్లాపూర్ డివిజన్‌లోని పర్వత్‌నగర్, తులసినగర్, గాయత్రినగర్, శ్రీ వివేకానందనగర్, అల్లాపూర్, సర్దార్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్, యూసుఫ్‌నగర్, వి.రామారావునగర్, శ్రీగణేష్‌నగర్, న్యూ రామారావునగర్‌తోపాటు పలు బస్తీ, కాలనీల్లో నాగపుట్టల వద్ద మహిళలు బారులు తీరారు.

మూసాపేటలో: మూసాపేటలోని శ్రీ సంతాన నాగదేవత ఆలయంలో మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు తూము శ్రీనివాస్, తూము శ్రీహరి, తూము మల్లేష్, నపారి చంద్రశేఖర్, నర్సింగ్‌రావు, సప్పిడి శ్రీనివాస్, సుందర్, కర్క రవీందర్, శ్రీనివాస్, బాబురావు, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఓల్డ్ బోయిన్‌పల్లిలో: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో భక్తులు తెల్లవారుజామున నుంచే దేవాలయాలకు చేరుకుని పుట్టలో పాలు పోసి నాగదేవతకు పూజలు చేశారు. దీనిలో భాగంగా శుక్రవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని మల్లికార్జుననగర్‌లో కొలువై ఉన్న శ్రీదేవి పోచమ్మ, నాగదేవత ఆలయంలో నాగుల పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





శ్రీదేవి పోచమ్మ, నాగదేవత ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

అమ్మవారికి శ్రావణమాసం పూజలు

బాలానగర్: ఫతేనగర్ డివిజన్ జవహర్‌నగర్‌లోని శ్రీ కనకదుర్గాదేవి, శీతలదేవి, కాళికాదేవి ఆలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులకు పసుపు, బొట్టు, అమ్మవారి గాజులు పంపిణీ చేశారు. ఆలయ అర్చకులు ఆలయ అర్చకులు దోర్బాల కాశీనాథ్ శర్మ పర్యవేక్షణలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు.

నాలా బఫర్ జోన్‌లోని భవనం సీజ్

మూసాపేట: భరత్‌నగర్ కాలనీలో నాలా బఫర్ జోన్‌లో అక్రమంగా నిర్మించిన భవనాన్ని శుక్రవారం మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. అక్రమంగా నిర్మించిన భవనాలను సీజ్ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మద్యం మత్తులో స్నేహితుల ఘర్షణ

మూసాపేట: ముగ్గురు స్నేహితులు మద్యం సేవించి కొట్టుకోవడమే కాకుండా కత్తితో దాడి చేసిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఖైత్లపూర్ రాఘవేంద్ర నగర్ లో నివాసం ఉండే మిరిజపురే పార్వతి(44) ఇళ్లల్లో పనిమనిషి. ఈమెకు కూతురు, కుమారుడు జగదీష్ అలియాస్ జతిన్ (22) ఉన్నాడు. జగదీష్, భూక్య వినోద్, ముల్య సాయి కుమార్ స్నేహితులు. తల్లిదండ్రులు స్వగ్రామానికి వెళ్లడంతో జగదీష్, సాయి కుమార్‌లను వినోద్ తన ఇంటికి పిలిపించుకున్నాడు. అందరూ కలిసి మద్యం సేవిస్తున్నారు. కాసేపటికి వినోద్, జగదీష్ ఒకరిపై ఒకరు గొడవపడి కర్రలతో కొట్టుకున్నారు. వినోద్ ఇంటికి తాళం వేసి జగదీష్ తప్పించుకుని ఇంటికి వెళ్లాడు. వినోద్ తనను చంపేందుకు ప్రయత్నిస్తున్నాడని తల్లికి తెలిపాడు. జగదీష్‌ను తీసుకొని వినోద్ ఇంటికి వెళ్లి తన కొడుకును ఎందుకు కొట్టవనీ ఆమె అడిగింది. వినోద్ దుర్భాషలాడడంతోపాటు కొడుకును బెదిరించాడు. అక్కడి నుంచి తిరిగి వస్తుండగా వినోద్ వెంబడించి జగదీష్‌ను కత్తితో పొడిచాడు. జగదీష్ తల్లి వారిని ఆపే క్రమంలో ఆమె భుజానికి కత్తి తగిలి రక్తస్రావమైంది. స్థానికులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. పార్వతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

మూసాపేట: పవర్‌నగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ శంకర్ తెలిపారు. ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు పవర్‌నగర్, శివశక్తినగర్‌చ మూసాపేట వార్డు కార్యాలయం, 11.30 నుంచి 12 గంటల వరకు శ్రీరామ్‌నగర్, కైత్లాపూర్, రాఘవేంద్రనగర్ కాలనీ, కేపీహెచ్‌బీ 15వ ఫేజ్, 12 నుంచి 12.30 గంటల వరకు ఆంజనేయ నగర్, మూసాపేట, యాదవబస్తీ, జనతానగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



కార్యక్రమంలో పాల్గొన్న జూపల్లి సత్యనారాయణ, పాఠశాల విద్యార్థులు

కూకట్‌పల్లి: ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కూకట్‌పల్లి జెడ్‌పిహెచ్‌ఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎస్ మనోహర్ రెడ్డి, ఏఎంసీ ఖాదిర్, వార్డు ఎంటమాలజిస్ట్ నరేష్, ఎస్‌ఆర్‌పీ వినయ్‌కాంత్ రెడ్డి, శివ, సుజాత, యూబీడీ ప్రియాంక, ఆర్‌పీలు, ఎంటమాలజి సిబ్బంది, ఆర్‌డబ్ల్యూఏ మెంబర్లు పాల్గొన్నారు.

ఫార్మాలో మరిన్ని పరిశోధనలు అవసరం

లారస్ ల్యాబ్స్ సీఈఓ డాక్టర్ సత్యనారాయణ

బాలానగర్: హైదరాబాద్ ఫార్మా హబ్‌గా మారుతోందని లారస్ ల్యాబ్స్ సీఈఓ డాక్టర్ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం బాలానగర్‌లోని నైపర్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్)లో డ్రగ్ డిస్కవరీ, డెలివరీ అండ్ డయాగ్నస్టిక్ (ఐసిడి 4) పై రెండు రోజుల ఇంటర్‌నేషనల్ కాన్ఫరెన్స్ శుక్రవారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఫార్మారంగంలో మరిన్ని పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందన్నారు. కోవిడ్ కాలంలో అనేక దేశాలు ఇక్కడి నుంచే వ్యాక్సిన్స్, మందులు అందజేశామన్నారు. కార్యక్రమంలో నైపర్ డైరెక్టర్ డాక్టర్ శైలేంద్ర సరాఫ్, ఎన్‌ఐఏబి డైరెక్టర్స్ జి.తురుశర్మ, ఆర్‌కే అగర్వాల్, నైపర్ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



కాన్ఫరెన్స్‌ను ప్రారంభించిన లారస్ ల్యాబ్స్ సీఈఓ డాక్టర్ సత్యనారాయణ

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి



విద్యార్థి నాయకులతో మదన్‌మోహన్ రావు, హైమావతి

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని అక్షర అంతర్జాతీయ పాఠశాల బ్రాంచ్‌లో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హైమావతి ఆధ్వర్యంలో ఇన్వెస్టీచర్స్ సెర్మనీ జరిగింది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి అక్షర అంతర్జాతీయ పాఠశాల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మదన్‌మోహన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్, స్పోర్ట్స్, లిటరరీ, కల్చరల్ సెక్రటరీలు, నైట్స్, టైటాన్స్ జట్ల కెప్టెన్లకు బ్యాడ్జీలను అందజేసి అధికార బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా సీఈఓ మదన్‌మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలను పునికి పుచ్చుకోవాలన్నారు. అనంతరం పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయిని ప్రతిక వందన సమర్పణ చేశారు.

కూతురిపై అత్యాచారం చేసిన తండ్రికి యావజ్జీవ ఖైదు

మూసాపేట: కన్న కూతురిపై అత్యాచారం చేసిన తండ్రికి న్యాయస్థానం శుక్రవారం యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. కేసు వివరాల్లోకి వెళ్తే..నిజామాబాద్ జిల్లా సలంపాడు గ్రామానికి చెందిన కేసని మురళీ కృష్ణ (46) కూకట్‌పల్లి శంషీగూడ ఇంద్రహిల్స్‌లో నివాసం ఉంటూ డీసీఎం డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మొదటి భార్య వదిలేసి వెళ్లడంతో రెండో పెళ్లి చేసుకున్నాడు. మొదటి భార్యకు కుమారుడు, కుమార్తె (16) ఉన్నారు. కుమార్తె హాస్టల్లో ఉంటూ పదవ తరగతి చదువుకుంటుంది. పండుగలకు ఇంటికి వచ్చి మళ్లీ హాస్టల్‌కు వెళ్లేది. ఈ క్రమంలో 2023 మేలో వేసవి సెలవులకు ఇంటికి వచ్చిన కుమార్తెపై మురళీకృష్ణ అత్యాచారం చేశాడు. దీనిపై కేసు నమోదు కాగా..అప్పటి ఇన్‌స్పెక్టర్ సురేందర్ గౌడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా, పి.రమాకాంత్, సంతోష్ అసిస్టెంట్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లుగా విచారణ చేపట్టారు. దోషికి శిక్షపడేలా అన్ని సాక్ష్యాధారాలు సేకరించి కోర్టుకు సమర్పించారు. దీంతో శుక్రవారం కూకట్‌పల్లి స్పెషల్ ఫాస్ట్‌ట్రాక్ కోర్టు మురళీకృష్ణకు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు 5 వేలు జరిమానా విధించింది. బాలికకు రూ.5 లక్షలు పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది.

పర్యావరణాన్ని పరిరక్షించాలి



బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష బాబూరావు

మూసాపేట: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చివరి రోజు శుక్రవారం వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. యూబీడీ ఇన్‌చార్జి సమతా ఆధ్వర్యంలో బాలాజీనగర్ డివిజన్‌లోని వార్డు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబూరావు, డీసీ రమేష్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, జవాన్ అహ్మద్, ఎస్‌ఎఫ్‌ఏ చిరంజీవి, భాస్కర్‌రావు, ఆర్‌పీలు జగదేవి, ఉషారాణి, జోజమ్మ, శైలు, ఈశ్వరి, మహాలక్ష్మీ, విజయలక్ష్మీ, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయనగర్‌లో 'స్వచ్ఛదనం-పచ్చదనం'



మొక్కలు నాటిన చున్నూ పాషా, కాంగ్రెస్ నాయకులు

మూసాపేట: ఆంజనేయనగర్ కాలనీలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మూసాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చున్నూ పాషా ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పుట్టినరోజు, ప్రత్యేక దినాలలో మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోసిన్, నహీం, హల్లు, శివప్రసాద్, టింకు, ఖాజా, పాషా తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ పోలో అసోసియేషన్ ప్రధానకార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్



ఓల్డ్ బోయిన్‌పల్లి: రాష్ట్ర సైకిల్ పోలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎం.ప్రవీణ్‌కుమార్ ఎన్నికయ్యారు. అసోసియేషన్ సమావేశంలో పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేశామని అసోసియేషన్ జీవితకాల చైర్మెన్ ఆర్.సత్యనారాయణ తెలిపారు. ఇందులో భాగంగానే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా హైదరాబాద్ జిల్లాకు చెందిన ఎం. ప్రవీణ్‌కుమార్‌ను నియమించినట్లు చెప్పారు. ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అన్నారు.

నేడు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివారి షష్టి

మోతీనగర్: కబీర్‌నగర్, అవంతినగర్, మోతీనగర్ ఎక్స్‌టెన్షన్‌లో కొలువైన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివారి షష్టి సందర్భంగా 10వ తేదీ ఉదయం 8.30 గంటలకు షడావర్చన పూజ, 12 రకాల ద్రవ్యములచే అభిషేకం, మహా మంగళహారతి నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు రామాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా కాల సర్పదోషము, నాగదోషము, కుజదోషము నివృత్తి కొరకు, వివాహం కొరకు, సంతానం కొరకు విశేషమైన పూజా కార్యక్రమాలను నేరుగా భక్తులే చేయించుకోవచ్చని తెలిపారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి



సుభాష్‌నగర్: వాహనాదారులు రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవని జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్ఐ సందీప్ అన్నారు. గాజులరామారం చిత్తారమ్మ దేవి ఆలయం వద్ద ప్రధాన రోడ్డులో శుక్రవారం రాంగ్‌రూట్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాంగ్ రూట్లో నడుపుతున్న 10 వాహనదారులు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా వారిని స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చి జరిమానా విధించారు.

గ్రీనరీ పెంచడమే లక్ష్యంగా..

జగద్గిరిగుట్ట: గ్రేటర్‌లో గ్రీనరీ పెంచడమే లక్ష్యంగా ఈ నెల 5వ తేదీన మొదలైన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యకమాలు శుక్రవారం ముగిశాయి. కూకట్‌పల్లి జోన్ పరిధిలోని కూకట్‌పల్లి, మూసాపేట్, గాజులరామారం, కుత్బుల్లాపూర్, అల్వాల్ సర్కిల్స్‌లో 56 వేలకుపైగా మొక్కలను వివిధ కాలనీలలో ఇంటింటికీ తిరుగుగూ పంచగా, 4 వేల పైగా మొక్కలను నాటారు. జోన్ పరిధిలో ఈ నెల 05వ తేదీన 10,924, 06వ తేదీన 11,550, 07వ తేదీన 9,680, 08వ తేదీన 5,655, 09వ తేదీన 22,882 మొక్కలను పంచడం, నాటడం చేసారని యూబీడీ డిప్యూటీ డైరెక్టర్ పద్మనాభం సాక్షికి తెలిపారు.